### సీటీఓ యాప్ ద్వారా పంట వివరాలను నమోదు చేయాలి : సీపీఓ నిరంజన్‌రావు



పంట వివరాలను నమోదు కార్యక్రమంలో పాల్గొన్న సీపీఓ నిరంజన్‌రావు

**వికారాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** సీటీఓ యాప్ ద్వారా పంట వివరాలను నమోదు చేయాలని జిల్లా ప్రణాళిక అధికారి నిరంజన్‌రావు తెలిపారు. గురువారం వికారాబాద్ మండలం మదన్‌పల్లి గ్రామంలో సీటీఓ యాప్ ద్వారా పంటల వివరాల నమోదు చేసినట్లు పేర్కొన్నారు. మదనపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 239, 240 లలో రైతు జె.నర్సింలు, డి.రాములు పొలాలలో సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు. సర్వే నిర్వహించేందుకు వచ్చినప్పుడు రైతు, ప్రజలు సిపిఓ అధికారులకు సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఎస్ ఓలు మురళి, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

### రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న ఎంపి బీబీ పటేల్

**కీసర, మార్చి9, ప్రభాతవార్త:** కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామిని జహీరాబాద్ ఎంపి బీబీ పటేల్ గురువారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ తటాకం రమేష్‌శర్మ వేద పండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూలమాలతో సన్మానించి, తీర్ధ ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కీసర ఉపసర్పంచ్ తటాకం లక్ష్మణ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.



కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న జహీరాబాద్ ఎంపి బీబీ పటేల్

# పదవ తరగతి వార్షిక పరీక్షల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

**..మేడ్చల్ జిల్లా డిఇఓ విజయకుమారి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 9, ప్రభాతవార్త**

పదవ తరగతి వార్షిక పరీక్షా ఫలితాల్లో మేడ్చల్ జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేలా తగు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను సిద్ధం చేయాలని మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయకుమారి సూచించారు. గురువారం మేడ్చల్ జిల్లా పరిధిలోని కూకట్‌పల్లిలో ఉన్న పిఎన్ఎం పాఠశాలలో జ్యోతి ప్రజ్వలన చేసి రెండు రోజుల పాటు జరిగే సమావేశాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగ డిఇఓ విజయకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గణితం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం ఉపాధ్యాయులను ప్రత్యేకంగ సమీక్షించారు. ఈ మేరకు పదవ తరగతి ప్రీ ఫైనల్-1 ఫలితాలు పాఠశాల వారీగ ఒక్కో ప్రధానోపాధ్యాయులతో ఆమె సమీక్షించారు. ఆయా పాఠశాలల్లో తక్కువగ ఉత్తీర్ణత శాతం వచ్చిన ప్రధానోపాధ్యాయులను అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సి-గ్రేడ్ విద్యార్థులను ప్రత్యేకంగ ఉపాధ్యాయులను నియమించి రానున్న ముప్పై రోజుల పాటు ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాలోని అన్ని పాఠశాలల వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగ ప్రతి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు కృషి చేయా లని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష ద్వారా ప్రత్యేకంగ చేపడుతున్న తొలిమెట్టు, మన ఊరు-మన బడి, బడి బయట పిల్లల సర్వే పలు అంశాలపై కూడ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాఅధికారులు, జిల్లా కామన్ పరీక్షల బోర్డు కార్యదర్శి, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్, సమగ్ర శిక్షకోఆర్డినేటర్లు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టుల ఉపాధ్యాయులకు రెండు రోజుల పాటు జరిగే సమావేశాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న డిఇఓ విజయకుమారి, పాల్గొన్న తదితరులు

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో బ్యాలెట్ పత్రాలను భద్రపరిచేందుకు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో కలెక్టర్ నారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు ఏర్పాట్లపై పలు సూచనలు జారీ చేశారు. బ్యాలెట్ బాక్స్‌లపై బాక్స్ నెంబరు, పోలింగ్ కేంద్రాల నంబర్లను స్పష్టం కనిపించేలా స్టిక్కర్లు వేయాలన్నారు. పోలింగ్ నిర్వహణ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను నేరుగా సరూర్ నగర్‌కు తరలించాలని సూచించారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలను తలుపులు కిటికీలు బాగు చేసుకోవాలని అలాగే కేంద్రంలో విద్యుత్తు, ఫ్యాన్లు, తాగునీరు మరుగుదొడ్లు తదితర ఏర్పాట్లు చేసుకోవాలని తహసీల్దారుకు ఆదేశించారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు రేపటి వరకు పూర్తి చేసుకోవాలని సూచించారు.

**జడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల ఆకస్మిక తనిఖీ**

అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు రిజిస్టర్ మధ్యాహ్న భోజన స్టాక్ రిజిస్టర్, పాఠశాల అభివృద్ధికి మంజూరైన నిధుల రిజిస్టర్ బిల్లులను కలెక్టర్ తనిఖీ చేశారు. కొంతమంది ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనానికి వెళ్లి ఆలస్యంగా రావడం పట్ల ఆగ్ర హం వ్యక్తం చేశారు. సెలవులపై వెళ్లిన ఉపాధ్యాయుల సెలవు దరఖాస్తులను పరిశీలిం చారు. పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో పొంతన లేకపోవడంపై పాఠశాల హెడ్మాస్టర్‌ను ఆరా తీశారు. పాఠశాలలో మరుగుదొడ్లు అస్తవ్యస్తంగా ఉండటం పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం, మధ్యాహ్న భోజనం వివరాలు సరిగా లేకపోవడం వల్ల పాఠశాల హెడ్‌మాస్టర్ శ్రీహరిని బదిలీ చేస్తున్నట్లు ఆదేశించా రు. పాఠశాలకు తిరిగి వస్తానని తప్పనిసరిగా మార్పు కనిపించాలని లేకుంటే తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మురళీధర్, జిల్లా పరిషత్ సీఈఓ జానకిరెడ్డి, వికారాబాద్ తహసీల్దార్ వహిద ఖాతూన్, ఎలక్షన్ డిటీ రవీందర్, దత్తు, తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

ఈ నెల 13న నిర్వహించనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన అధికారులందరూ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ సజావుగా ఎన్నికలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా అదనపు కలెక్టర్, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎన్నికల నోడల్ ఆఫీసర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రేపటి వరకు పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు ఉన్న తలుపులు, కిటికిలన్ని లాక్ అయ్యే విధంగా చూసుకోవాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద కనీస వసతులైన విద్యుత్తు, ఫ్యాన్లు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. నోడల్ అధికారులు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ మెటీరియల్ అన్ని పరిశీలించుకుని సిద్ధం కావాలన్నారు. బ్యాలెట్ బాక్స్‌లపై పోలింగ్ స్టేషన్ నంబర్లను స్పష్టంగా ఆగుపించేలా స్టిక్కర్లు వేసుకోవాలని రూట్ ఆఫీసర్లు ఐదు రూట్లలో ఐదు వాహనాలను సిద్ధం చేసుకొనాలని సూచించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. అప్పజెప్పిన బాధ్యతలను అందరూ పొరపాట్లు జరగకుండా సమర్థవంతంగా నిర్వహించాలని, ఏమైనా సమస్యలు సందేహాలు ఉంటే తనను సంప్రదించి తెలుసుకోవాలని అన్నారు. పోలింగ్ సిబ్బందికి మంచి వసతి భోజన సదుపాయాలు కల్పించాలని సూచించారు.



# సమస్య లేకుండా చర్యలు : చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి

**మేడ్చల్, మార్చి 9. ప్రభాతవార్త :**

మేడ్చల్ మున్సిపాలిటిలో నీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి అన్నారు. మేడ్చల్ పట్టణంలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ వద్ద చెడిపోయిన 400 ఎంఎం డాయ వాల్వ్‌ను మరమత్తులు చేసి నూతన వాల్వ్‌ను అమర్చారు. ఈ పనులను పర్యవేక్షించిన ఆమె మాట్లాడుతూ వాల్వ్ పనిచేయకపోవడంతో గత కొంతకాలంగా నీటి వృదా జరిగేదని, నిత్యం నీటి పరఫరా జరుగుతుండటంతో మరమత్తులు చేయలేకపోయామని అన్నారు. రెండు రోజులు భగీరథ నీటి సరఫరా నిలిచిపోవడంతో వాల్వ్ మరమత్తులు చేయగలిగామని, దీంతో మేడ్చల్ పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీ, కిందిబస్తి, వినాయక్ నగర్ కాలనీ, బ్యాంక్ కాలనీ, వీకర్‌సెక్షన్, ఏయిర్‌ఫోర్స్ కాలనీలకు సక్రమంగా నీటి సరఫరా జరుగుతుందని అన్నారు. మున్సిపల్ ప్రజలకు నీటి కష్టాలు రాకుం డా ఎప్పిటికప్పుడు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ విజయ లక్ష్మీ, ఇంచార్జ్ ఆర్ఓ రాంచందర్, వర్కు ఇన్‌స్పెక్టర్లు విగ్నేష్, వినయ్ కుమార్, వాటర్ మెన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పైపులైన్ మరమత్తులను పర్యవేక్షిస్తున్న మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి

### మహిళలు తమ ఉనికి కోసం మరింత ప్రయత్నం చేసుకోవాలి

**-ఇప్పటికీ మహిళల పట్ల చిన్న చూపే**

**-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొని మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, పాల్గొన్న పలువురు జిల్లా అధికారులు, జిల్లా మహిళా అధికారుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 9, ప్రభాతవార్త**

మహిళలు తమ ఉనికిని చాటుకోవటానికి ప్రయత్నం చేయాల్సి వచ్చే పరిస్థితితులే ఉన్నాయని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలను నిర్వహించారు. బుధవారం సెలవు కావటంతో గురువారం మహిళా అధికారులకు చెస్, క్యారమ్, వీల్‌చైర్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగ పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ మహిళల పట్ల చెప్పేది ఒక్కటి, చేసేది మరొకటిలా ఉంటుందన్నారు. దేశ రాష్ట్రపతి మహిళ ఉన్నా, వెనక్కి వెళ్లి చూస్తే మాత్రం ఎంత మంది ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఉండే వారో తెలిసిందేనన్నారు. ఇప్పటికీ కొన్ని పాశ్చాత్యదేశాల్లో మహిళలు రాజకీయ పదవులకు పోటీ చేసే హక్కు లేదంటే మహిళల పరిస్థితి ఎంతో అధ్వాన్నంగ ఉందో స్పష్టం అవుతుందని అన్నారు. ఇతర దేశాల వారితో పోలిస్తే కొంత మేరకు మన దేశమే ఉత్తమం అని అన్నారు. స్త్రీలను దేవతలుగా కాకుండ కనీసం వ్యక్తిగానైన గౌరవించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. క్రీడల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారిని సత్కరించి బహుమతులను, మెమోంటోలను జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ లింగ్యానాయక్, జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షులు శ్రీనివాస్‌మూర్తి, ప్రధాన కార్యదర్శి రవికుమార్, జిల్లా సర్వేలాండ్ రికార్డ్స్ ఆఫీసర్ రాంచందర్, స్పోర్ట్సు ఆఫీసర్ బలరామరావు, లా ఆఫీసర్ చంద్రావతి, డిఇఓ విజయకుమారి, ఉద్యానవన శాఖ అధికారి నీరజాగాంధీ, జలవనరుల అధికారి రేవతి, జిల్లా మత్స్యశాఖ అధికారి పూర్ణిమాసింగ్, లేబర్ ఆఫీసర్ ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

### డయల్ యువర్ చైర్ పర్సన్ కార్యక్రమానికి 13 ఫిర్యాదులు

**-మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల**

**వికారాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:**

డయల్ యువర్ చైర్‌పర్సన్ కార్యక్రమానికి 13 ఫిర్యాదులు వచ్చినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుర్లపల్లి మంజుల తెలిపారు. గురువారం మున్సి పల్ కార్యాలయంలోని చైర్‌పర్సన్ చాంబర్‌లో డయల్ యువర్ చైర్‌పర్సన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం నిర్వహించనున్న డయల్ యువర్ చైర్ పర్సన్ కార్యక్రమాన్ని గురువారం కు మార్చబడిందని తెలిపారు. ఇప్పటి నుంచి ప్రతి గురువారం డయల్ యువర్ చైర్ పర్సన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. గతవారం 21 ఫిర్యాదులు రాగా.. వాటిలో 6 సమస్యల ు పూర్తిగా పరిష్కరిం చడం జరిగిందని వెల్లడించారు. 2 ఫిర్యాదులు నిధులతో కూడుకున్నవని, మిగతావి అండర్ ప్రాసెస్ లో ఉన్నాయని తెలిపారు. గురువారం నిర్వహిం చిన కార్యక్రమంలో 13 ఫిర్యాదులు అందాయని, వాటిలో ప్రధానంగా డ్రైనేజ్ సమస్యలు, వీధి దీపాలు, వీధి కుక్కలపై ఫిర్యాదులు వచ్చాయని, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

# బాధ్యతగా పనిచేయాలి

**- విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదు**

**- గాంధీనగర్ పాఠశాలను సందర్శించిన డిఈఓ**

**- పాఠశాల నిధుల దుర్వినియోగంపై విచారణ**

**- జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని వెల్లడి**

**తాండూరు, మార్చి 9, ప్రభాతవార్త :**

ఉపాధ్యాయులు బాధ్యతగా పనిచేయాలని వికారాబాద్ జిల్లా విద్యాధికారి రేణుకాదేవి అన్నారు. విధి నిర్వాహణలో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. గురువారం జిల్లా విద్యాధికారి రేణుకాదేవి, తాండూరు మండల విద్యాధికారి వెంకటయ్యాగౌడ్‌తో కలిసి పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో నిధుల దుర్వినియోగంపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టారు. ప్రధానోపాధ్యాయురాలు మంజుశ్రీ పాఠశాల అభివృద్ధి నిధులను దుర్వినియోగం చేశారని వార్డు కౌన్సిలర్ సంగీత వికారాబాద్ జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఈఓ రేణుకాదేవి గాంధీ నగర్ పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు. పాఠశాల నిధుల వినియోగంపై ఆరాతీశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. పాఠశాలలో ఉపాధ్యాయురాలు మంజుశ్రీ పాఠశాల ఎస్ఎంసీ నిధులను దుర్వినియోగం చేశారని వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టడం జరిగిందని తెలిపారు. పాఠశాల నిర్వాహణ, నిధుల వినియోగంపై పాఠశాల అభివృద్ది కమిటీ సమావేశాలు నిర్వహించకుండా సంతకాలు తీసుకుని నిధులు వినియోగించుకోవడం జరిగిందని అన్నారు. పాఠశాల నిధుల వినియోగంపై ఉపాధ్యాయురాలు మంజుశ్రీ బాధ్యతారాహిత్యంగా వ్యవహారించారని తెలిపారు. ఇప్పటి వరకు పాఠశాల అభివృద్ధి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. ఎస్ఎంసీ నిధుల నుంచి రూ. 11,104 నిధులు డ్రా చేసుకున్నట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. నిధుల వినియోగంలో ఎలాంటి అవకతవకలు జరిగినట్లు అనిపించడం లేదని అన్నారు. ఎస్ఎంసీ చైర్మన్‌తో సంతకాలు పెట్టించుకొని నిధులను వినియోగించారని చెప్పారు. ఈ నివేధికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని చెప్పారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు తమ విధులను బాధ్యగా నిర్వర్తించాలని సూచించారు. విధి నిర్వాహణలో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అంతకు ముందు పాఠశాలలో తరగతి గదులు, మధ్యాహ్న భోజనంను పరిశీలించారు. పాఠశాలలో నెలకొన్న విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలని తెలిపారు.



పాఠశాలను సందర్శించిన డిఈఓ రేణుకా.



ఎస్ఎంసీ నిధుల దుర్వినియోగంపై విచారిస్తున్న డిఈఓ.

# వైభవంగా శ్రీనిరంజన మఠంలో ఆరాధనోత్సవాలు

**కొడంగల్, మార్చి 9ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీజగద్గురు నిరంజన మఠంలో గురువారం వీరశైవ లింగాయత్, లింగ బలిజ సంఘం సభ్యుల అధ్వర్యంలో శ్రీబసవలింగేశ్వర స్వామివారి ఆరాధనోత్సవాలు వైభవంగా నిర్వహించారు. పురోహితులు కాశీ జగద్గురు వేద పాఠశాల కిషన్‌నగర్ షాద్‌నగర్ విఙ్ఞేశ్వర శాస్త్రి, మఠం విజయ్‌కుమార్, గద్దం చంద్రశేఖర్, మఠం మల్లిఖార్జునులు వీరశై లింగాయత్ సభ్యులచే స్వామివారికి రుద్రాభిషేకం చేశారు. ఆరధనోత్సవాల్లో భాగంగా శ్రీస్వామివారికి బిల్వార్చన, శివాష్టకం, రుద్ర, సమక, చమక, అధ్యాలతో వేదమంత్రోచ్ఛరణల మధ్య భక్తిశ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయంలో శాస్త్రోక్తంగా దాన్యావాసంలో ఉంచి ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఊరేగింపుగా శ్రీనిరంజన మఠంకు వెళ్లారు. అనంతరం మఠంలో స్వామివారి ఆలయ చుట్టూ నూతన విగ్రహాలతో పల్లకిసేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, వీరశైవ లింగాయత్ సంఘం పట్టణ అద్యక్షులు బీఆర్ విజయ్ కుమార్, బుక్క బాలప్రకాష్, గంతల వీరసంగప్ప, వీరశైవ లింగాయత్ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మంగళహరతులు అందిస్తూ దర్శించుకున్నారు. సాంస్రృతి సాంప్రదాయాలతో ధర్మాన్ని పరిరక్షించాలిః మఠం పీఠాధిపతులు సమాజం అభివృద్ధి సాధించాలంటే సాంస్రృతి సాంప్రదాయాలతో ధర్మాన్ని పరిరక్షించడంతోనే సాధ్యమవుతుందని కొడంగల్ శ్రీనిరంజన మఠం పీఠాధిపతులు డాక్టర్ సిద్దిలింగ మహాస్వామి, కర్నాటకలోని అల్లాపూర్, గధక్ మఠం పీఠాధిపతులు కొట్టూరేశ్వర మహాస్వామి, ఆవీర్ మఠం పీఠాధిపతులు అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీజగద్గురు నిరంజన మఠంలో శ్రీబసవేశ్వర స్వామివారి ఆరాధనోత్సవాలకు ముఖ్య అతిధులుగా హాజరైన వారు భక్తులకు ప్రవచనాలు అందించారు. ప్రతి ఒక్కరు ధర్మాన్ని పాటిస్తూ దైవారాధన చేయడంతో సాధ్యకానిది ఏది ఉండదని ఉద్భోదించారు. నిర్మలమైన మనస్సుతో భగవంతుడిని ఆరాధిస్తే శక్తి సామర్థ్యాలు పెరుగుతాయన్నారు. గురు, లింగ, జంగమ, అయ్యాచారము, లింగ ధర్మము తదితర వాటి గురించి వివరించారు. ప్రతి ఒక్కరు రోజులో కొంత సమయం ఆధ్యాత్మికతతో దైవారాధన చేయడం వల్ల మనస్సుకు ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, సంఘం సభ్యులు విజయ్‌కుమార్, రెడ్డప్ప దొర, వీరశైవలింగాయత్ సభ్యులు పాల్గొన్నారు.



ఆరాధనోత్సవాల్లో పాల్గొన్న వీరశైవ లింగాయత్ సంఘం సభ్యులు

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారులు జాగ్రత్తగా విధులు నిర్వహించాలి




మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగ జరిగిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, పాల్గొన్న డిఆర్ఓ లింగ్యానాయక్, జడ్పీసిఇఓ దేవసహాయం, పలువురు అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 9, ప్రభాతవార్త**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారులు తమ జాగ్రత్తగ విధులు నిర్వహించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి స్పష్టం చేశారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగ మైక్రో అబ్జర్వర్లు, ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, ఓపిఓలకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగ పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు (పోలింగ్) ఈ నెల 13న జరుగుతున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఆదేశాలను క్షుణ్ణంగ చదివి ఎప్పటికపుడు అమలు చేయాలన్నారు. ఎన్నికల నిర్వాహణలో ప్రిసైడింగ్ అధికారుల బాధ్యత ఎక్కువగ ఉన్నప్పటికీ అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు కూడ అవగాహన పొంది ఉండాలని, పిఓ లేకున్నా ఎపిఓ ఎన్నికలు నిర్వహించేలా సిద్ధంగ ఉండాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగ పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. జిల్లాలో 14పోలింగ్ స్టేషన్లకు గాను 8పోలింగ్ కేంద్రాలు కీసర డివిజన్ పరిధిలో, మరో 6పోలింగ్ కేంద్రాలు మల్కాజ్‌గిరి డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 6,536మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. దీనిలో పురుషులు 3,038 మంది, మహిళలు 3,498మంది ఓటర్లు ఉన్నట్లు ఆయన వివరించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండ ఎన్నికల సజావుగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డిఆర్ఓ లింగ్యానాయక్, జడ్పీ సిఇఓ దేవసహాయం, ఎన్నికల మైక్రోఅబ్జర్వర్లు, ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, ఓపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య సిబ్బందిని సత్కరించిన వార్డు సభ్యులు


కొర్రెముల గ్రామంలో పారిశుధ్య మహిళ సిబ్బందిని వార్డు సభ్యులు శాలువా కప్పి సత్కరించిన దృశ్యం

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 8, ప్రభాతవార్త:** మండలంలోని కొర్రెముల గ్రామంలో ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకుని బుధవారం గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బందికి శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది లేకపోతే గ్రామంలో పచ్చదనం, పరిశుభ్రత అనేది లోపిస్తాదని అన్నారు. పారిశుధ్య సిబ్బంది వల్లనే గ్రామం పరిశుభ్రంగా ఉందని అన్నారు. మహిళ దినోత్సవం సందర్భంగా మహిళా సిబ్బందిని గౌరవించుకోవడం గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు ఎరుకల దుర్గారాజు గౌడ్, కోళ్ల ఈశ్వరి, కట్ట బార్గవి, పర్నాటి బాబు, గొబ్బరి లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు కోళ్ల యాదగిరి, కట్ట నగేశ్, గొబ్బరి మన్యం పాల్గొన్నారు.

## ఉత్తమ అంగన్‌వాడీ హెల్పర్‌గా వసంత

**కొడంగల్, మార్చి 8ప్రభాతవార్త**

బాలిక శిశు సంక్షేమ శాఖ అద్వర్యంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్ 10వ అంగన్‌వాడీ సెంటర్ హెల్పర్ వసంతను జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని అందించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి చేతులమీదుగా ఉత్తమ హెల్పర్‌గా వసంత ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. కార క్రమంలో సీడీపీఓ జయరాంనాయక్, ఐసీడీఎస్ పీడీ, ఎస్సీ డెవలప్‌మెంట్ పెంద్యాల అనంతయ్య, డీవీఎంసీ సభ్యులు మయూర్, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు కే.దస్తప్ప పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**యాచారం, మార్చి 8 ప్రభాతవార్త**

మండలంలోని మల్కీజ్‌గూడ ఫీడర్ విద్యుత్ మరమ్మత్తు పనులు, విద్యుత్ తీగలకు అడ్డంకిగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున నేడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సందీప్‌కుమార్ తెలిపారు. వినియోగదారులు, రైతులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## ఉత్తమ మున్సిపల్ మహిళా కార్మికులకు సన్మానం


ఘట్‌కేసర్ శివారెడ్డిగూడలో మహిళా దినోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్

**ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త:** ప్రతి మహిళ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడలోని బంధన్ ఫంక్షన్ హాలులో బుధవారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా మున్సిపల్ నుంచి ఉత్తమ పారిశుధ్య కార్మికులుగా ఎంపికైన నలుగురు మహిళలను శాలువా, పూలదండలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం చైర్‌పర్సన్, కౌన్సిలర్లు కేక్ కట్ చేసి అందరికి తినిపించారు. మహిళా కార్మికులు రాత్రి, పగలు అహర్నిషలు పారిశుధ్య పనులు చేస్తూ పట్టణాన్ని శుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నారని వారి సేవలు అభినందనీయమని వారిని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు కొమ్మగోని రమాదేవి, కొమ్మిడి అనురాధ, సల్లూరి నాగజ్యోతి, బర్ల శశికళ, వార్డు ఇంచార్జ్ యోగేశ్, డ్వాక్రామహిళలు, మున్సిపల్ కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమం నిర్వహకురాలికి ఎంపిపి సన్మానం


చౌదరిగూడలోని లహరి వృద్ధాశ్రమంలో బియ్యం, పళ్లు అందజేస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త:** మహిళాభివృద్ధితోనే సమాజం పురోగతి సాధిస్తుందని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని లహరి వృద్ధాశ్రమంలో బుధవారం ఆయన బియ్యం, పళ్ళు, బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వృద్ధాశ్రమం నిర్వహకురాలు రాధికను ఎంపిపి శాలువాతో సన్మానించి అభినందించారు. మహిళలకు ప్రతి ఒక్కరూ తగిన గౌరవం ఇవ్వాలని, స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సేవా దృక్పథంతో వృద్ధాశ్రమం నిర్వహిస్తున్న వారికి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కోటగిరి ప్రభంజన్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, నాయకులు కొత్త బాలుయాదవ్, మహిళా నాయకురాలు స్వప్న, కవిత, అనిత తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నారా మహిపాల్‌రెడ్డి గుండెపోటుతో మృతి

**తాండూరు, మార్చి 8, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నారా మహిపాల్‌రెడ్డి గుండెపోటుతో మృతి చెందాడు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకునిగా, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పనిచేసిన ఆయన గత ఎన్నికలకు ముందు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం సాయంత్రం అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే, అయన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. గురువారం ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

# స్త్రీ మహోన్నత శక్తి స్వరూపిణీ


పోచారం మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కౌన్సిలర్లు కేక్‌కట్‌చేసి వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం. చిత్రంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులున్నారు.


అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో మహిళ దినోత్సవ సందర్భంగా కేక్‌కట్ చేస్తున్న మహిళలు.


గోదుమకుంట గ్రామంలో మహిళా సిబ్బంది,పంచాయతీ కార్మికులను సన్మానినిస్తున్న సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి


అంతర్జాతీయ మహిళల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి,ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్

**పోచారం మున్సిపల్‌లో**

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 8, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో బుధవారం ప్రపంచ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో మహిళా కౌన్సిలర్లు పాల్గొని కేక్ కట్‌చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డితో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్ లు పాల్గొన్నారు. అన్నోజిగూడలోని డ్వాక్రా భవనం వద్ద మహిళలు కేక్ కట్‌చేసి మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో స్థానిక కౌన్సిలర్లు మెట్టు బాల్‌రెడ్డి, సింగిరెడ్డి సాయిరెడ్డిల ఆధ్వర్యంలో మహిళలు కేక్‌కట్‌చేసి వేడుకలు జరపుకున్నారు. ఆయా చోట్ల జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో చైర్మన్ పాల్గొని మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాల్సిన అవసరముందని అన్నారు. మహిళలు జనాభాలో సగభాగమని వారు అన్ని రంగాల్లో ప్రవేశించి రాణిస్తేనే దేశప్రగతి త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డితో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, మహిళా కౌన్సిలర్లు బద్దం మమత, ఎ. శైలజ, నల్లవెల్లి లక్ష్మి, సామల శ్రీలతరెడ్డి, సుధారాణి, అబ్బవతి సరిత, నర్రి ధనలక్ష్మి, బి. హీమ, మోటుపల్లి పోచమ్మ, చింతల రాజశేఖర్, మెట్టు బాల్‌రెడ్డి, ఎస్. సాయిరెడ్డి, బాలగోని వెంకటేశ్ గౌడ్, రవీందర్ గౌడ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**కీసర మండలంలో**

**కీసర, మార్చి8, ప్రభాతవార్త:** మహిళల అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ముందు వరుసలో ఉందని సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుదవారం గోదుమకుంట గ్రామ పంచాయతీ ఆవరణలో ఎంపిటిసి,మహిళా సిబ్బందిని, పంచాయతీ కార్మికులను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో మహిళల కోసం అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మంచాల కిరణ్‌జ్యోతి ప్రవీణ్‌కుమార్, ఉపసర్పంచ్ సోమని ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి సురేష్‌రెడ్డి, వార్డు సభ్యులు పుట్ట బాలరాజుగౌడ్, చీర శేఖర్, చీర రజిత శ్రీ మహేష్, సామల ప్రేమ్‌నాథ్‌రెడ్డి, తాండూరి సంధ్య దశరధగౌడ్, నాచారం పద్మ యాదగిరిగౌడ్, మంచాల స్వరూప పెంటయ్య, జంగం శివలింగం గౌడ్, కో ఆప్షన్ సభ్యులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ద్వరకామయి కాలనీలో :** బుదవారం గోదుమకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని ద్వరకామయి కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి అతిథిగా సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సగ భాగం ఉన్న మహిళలు చైతన్య వంతులై అన్ని రంగాల్లో ముందుకు సాగవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం కాలనీ మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచాల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**శామీర్‌పేట మండలంలో**

**శామీర్‌పేట, మార్చి 8, ప్రభాతవార్త :** శామీర్‌పేట మండల మహిళా సమాఖ్య భవనంలో జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం జరిగింది. బుధవారం శామీర్‌పేట మండల మహిళా సమాఖ్య భవనంలో జిల్లా స్థాయిలో వివిధ మండలాల నుంచి మహిళా సమాఖ్యల వారు విచ్చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ సమావేశంలో పాల్గొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలకు సన్మానాలు,సత్కారాలు చేసి మెమోంటోలు అందజేసి అభినందనలు తెలియజేశారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, అందరిలో సమానంగ ఉండాలని, మహిళల్లో మరింత చైతన్యం రావటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి పనిలో పురుషులతో సమానంగ ఉండేలా మహిళలు మరింత రాణించాల్సిన అవసరం ఉందన్నారు. వివిధ రంగాలలో ప్రతిభ చాటిన మహిళలను పలువురు అభినందించారు. ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా జోనల్ సెక్రటరీ సరిత, శామీర్‌పేట ఎంఎస్ అధ్యక్షురాలు సరళ, మేడ్చల్ అధ్యక్షురాలు శ్రీలత, కీసర కార్యదర్శి జబీన, డిపిఎంలు లత, ప్రభాకర్, యాదయ్య, ఎపిఎంఎస్ మాధురి, అరుంధతి, సురేశ్‌రెడ్డి, శేఖర్, తావుర్యనాయక్, సంతోష్, యాదయ్య, సిసిలు, వివిఎలు, గ్రామ సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్ మండలంలో**

**ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ ద్వారానే మహిళా బిల్లుకు చట్టబద్ధత వచ్చిందని టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి-మేడ్చల్ సమన్వయకర్త సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్ పవర్‌గ్రిడ్ సమీపంలో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఘణాపూర్ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళా వార్డుసభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, డ్వాక్రా సంఘాల నాయకురాలు, వద్దులకు సన్మానం చేసి కేక్ కట్ చేసి తినిపించారు. ఈసందర్భంగా ఘణాపూర్, లింగాపూర్, ఫకీర్‌టెక్యా, ఇందిరానగర్‌కు చెందిన మహిళలకు సర్పంచ్ గోపాల్‌రెడ్డి-స్వప్న దంపతులు చీరలను పంపిణీ చేశారు. అనంతరం మహిళలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా వారికి సేవ చేసే అవకాశం వచ్చిందని ఆయన పేర్కొన్నారు. హరివర్ధన్‌రెడ్డి హజరై మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించడం ద్వారా సాధికారత సాధిస్తే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, రాష్ట్ర సర్పంచుల ఫోరం అధికార ప్రతినిధి గరిశల సురేందర్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శులు సగ్గు అనిత, పాలడుగు పద్మ, ఎంపిటిసి గట్టగళ్ల రవి, ఉపసర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, మాజీ సర్పంచులు వేముల మమతాగౌడ్, నానావత్ రూప్‌సింగ్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ వేముల సత్తయ్యగౌడ్, నియోజకవర్గ ఓబీసీ సెల్ అధ్యక్షులు బండ్లగూడెం నాగేశ్ గౌడ్, నియోజకవర్గ ఎస్‌టీ సెల్ అధ్యక్షులు నానావత్ సురేశ్ నాయక్, రియల్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేముల గోవర్ధన్‌గౌడ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బర్ల అనిత, వార్డుసభ్యురాళ్లు వేముల శోభ, బండ్లగూడెం వాణీ, కోఆప్షన్‌సభ్యురాలు పైళ్ల లత, నాయకులు గౌడవెల్లి బాల్‌రెడ్డి, సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, గుర్జకుంట నర్సింహా, వేముల శంకర్‌గౌడ్, వేముల రాజుగౌడ్, ఇటిక్యాల కృష్ణారెడ్డి, కందాడి శివరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రూప్‌సింగ్‌నాయక్‌లను పలువురు శాలువా లతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.


.శామీర్‌పేట మండల సమాఖ్యలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సమావేశం,పాల్గొన్న మహిళా పధాధికారులు


మహిళా సమావేశంలో పాల్గొన్న మహిళా ఉద్యోగులు, వివిఓలు, మహిళలు


ఘణాపూర్‌లో మహిళలను సన్మానించి చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ గోపాల్‌రెడ్డి, చిత్రంలో హరివర్ధన్‌రెడ్డి

## కీసర గ్రామ పంచాయతీలో అవినీతి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**కీసర, మార్చి8, ప్రభాతవార్త:** కీసర గ్రామ పంచాయతీలో అవినీతి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కీసర బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను కోరారు. బుదవారం కీసరలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కీసర గ్రామ పంచాయతీలో ఎంత అవినీతి జరిగినా మాకేం తెలువదు, మాకేం సంబంధం లేదు అన్నట్లు, అవినీతిపై పలుమార్లు విన్నవించినా నిమ్మకు నీరెత్తిన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. గ్రామ పంచాయతీలో స్మశాన వాటిక అభివృద్ధి కోసం కో ఆప్షన్ మెంబర్ చిత్తార్ల రమేష్‌గౌడ్ వస్తురూపేణ 5 లక్షల విలువ గల సామాగ్రిని ఇచ్చిన నిధులు దుర్వినియోగం చేశారన్నారు. అట్టి సామాగ్రిని సర్పంచ్ నాయకపు మాధురి తన సొంత ఇంటి నిర్మాణానికి వాడుకున్నారని ఒక 2వ వార్డు సభ్యులు రామారం ప్రదీప్‌కుమార్ ఆరోపణ చేస్తూ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం సిగ్గు చేటన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ (కేంద్రం నిధులతో) సామూహిక స్మశాన వాటికకు 10 నుండి 14 లక్షల ఖర్చు చేసినట్లు, అంత ఖర్చు చేసిన కంపౌండ్, బోరు వాటర్, మహిళలకు స్నానపు గదులు అందుబాటులో లేవన్నారు. కేంద్రం నిధులు ఏవరి జేబులోకి పోయినట్టు ? 5 లక్షల విలువ గల కో ఆప్షన్ ఇచ్చిన సామాగ్రి ఎవరి జేబులోకి పోయినట్లు ? అని శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. కీసర గ్రామ పంచాయతీ ప్రజల సమక్షంలో బహిరంగ చర్చ జరిపి 24 గంటల్లో వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. అవినీతి చేసిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ నాయకులను రాజకీయ సమాధి చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెవైఎం ఉపాధ్యక్షులు నల్ల వెంకట్‌రెడ్డి, మండల దళితమోర్చ అధ్యక్షులు దానోళ్ల మల్లేష్, బూత్ అధ్యక్షులు చంద్రమోళి, అంజి, నాయకులు పినింటి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కీసరలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్

## దర్గా గంధం ఉత్సవాలను జయప్రదం చేయాలి

**కొడంగల్, మార్చి 8ప్రభాతవార్త**

కొడంగల్ ప్రాంతంలో మతసామరస్యానికి ప్రతికగా నిలుస్తున్న షేక్ హసన్ బిన్ మసూద్ గాజీ అన్సారీ ఖాద్రీ గంధం ఉత్సవాలను జయప్రదం చేయాలని పట్టణ మాజీ ఉపసర్పంచ్ ఎస్.గౌసన్ హజ్రత్ షేక్ అహ్మద్ బిన్ జుబేర్ గాజీ అన్సారీ ఖాద్రీలు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని మక్కా మసీదులో గంధం ఉత్సవాల పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. ఈనెల 12న సాయంత్రం పట్టణంలోని మహబుబ్‌సుభానీ దర్గా నుంచి షేక్ సాబ్ దర్గా వరకు ఊరేగింపు ఉంటుందని, అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు ఎం ఏ సలీం, ఎస్ఎస్‌కే.సలీం, షేక్‌ఖాలీద్, అబ్దుల్‌రషీద్, షేక్ రుమాన్ పాల్గొన్నారు.

## మహిళా కార్మికుల ఆడపిల్లలకు ఆర్థిక సహాయంగా నగదు ప్రోత్సాహకాలు


అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగ పాల్గొన్న మహిళా కార్మికులు, కార్మికుల పిల్లలు, నాయకులు

**శామీర్‌పేట, మార్చి 8, ప్రభాతవార్త**

శామీర్‌పేట మండలంలోని మహిళా కార్మికుల ఆడబిడ్డలకు నగదు ప్రోత్సాహకంగ ఆర్థిక సహాయం అందజేయటం జరిగిందని శామీర్‌పేట మండల సిఐటియు నాయకులు ఎం.కిష్టప్ప తెలిపారు. బుధవారం అంతర్జాతీయ మహిళా ధినోత్సవాన్ని పురస్కరించుకుని శామీర్‌పేట మండలంలోని కార్మికుల పిల్లలకు నగరంలోని ఎల్ఐసి ఆఫీస్‌లో కార్మికుల పిల్లలకు ఆర్థిక సహాయంను అందజేసే కార్యక్రమం జరిగింది. శామీర్‌పేట మండలంలోని మహిళా కార్మికుల ఆడబిడ్డలు చదువుతున్నందున వారిని ప్రోత్సహించటానికి ఎల్ఐసి కార్పోరేషన్ ఎంప్లాయిస్ ద్వారా 9మంది విద్యార్థులకు 5వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయంను అందజేయటం జరిగిందని కిష్టప్ప తెలిపారు. కార్మికుల పిల్లలు నగదు ప్రోత్సాహకాలు ఆర్ధిక సహాయం అందుకున్న వారిలో (విద్యార్థులు) పూజిత, భాగ్యశ్రీ, లావణ్య, అశ్విని, కరిశ్మ, సిరిచందన, నిత్యాశ్రీ, స్పందన ఉన్నారు. ఈ సమావేశంలో పలువురు కార్మిక సంఘం నాయకులు సిఐటియు నాయకులు, మహిళా కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే మహిళలకు ప్రాధాన్యత

### - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి


ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న మహిళలు.

**కొందుర్గు, మార్చి 8, (ప్రభాతవార్త) :** కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే మహిళలకు అన్ని రంగాలల్లో సముచిత ప్రాధాన్యతను ఇచ్చిందని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఎ.కృష్ణారెడ్డి అన్నారు. మహిళ దినోత్సవం సందర్భంగా బుధవారం నాడు మండల కేంద్రంలోని ఇందిర భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గూడెం వజ్రమ్మతో పాటు మహిళ కార్యకర్తలకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బోరిగ నరేందర్ మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో పాల్గొని ముందడుగు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్‌గౌడ్, రాయకంటి రామస్వామి, పుర్ర రమేష్, బ్యాగరి రవి, గూడెం నర్సింలు. బొట్టు శ్రీను, రామగల్ల శ్యాంకుమార్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక సర్పంచి కావలి ఆదిలక్ష్మీ యాదయ్య పాల్గొని కేక్ కట్ చేసి మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆశ వర్కర్లకు ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. పర్వతాపూర్‌లో పయనీర్ సీడ్స్ కంపెనీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచి దర్గా సరసవతి పాల్గొని కేక్ కట్ చేసి మహిళలను సన్మానించారు. కార్పేట్ అగ్రిసైన్స్ పయనీర్ సీడ్ వారు మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులిచ్చారు. ఈ కార్యక్రమంలో అగిర్యాల, చిన్న ఎల్కిచర్ల సర్పంచులు గూడెం పుష్పమ్మ, సంధ్యరాణి, ఎంపీటీసీస ఇస్తారమ్మ, ఎల్‌వీ ప్రసాద్ సిబ్బంది నికిల్, సురేందర్‌రెడ్డి, యాదమ్మ, సింధూజా గ్రామస్తులు పాపిరెడ్డి, సుగుణమ్మలు పాల్గొన్నారు. అలాగే పయనీర్ కంపినీ సేల్స్ ఆఫీసర్ కళ్యాణ్, సిబ్బంది శివలింగం, పర్వతాలు పాల్గొన్నారు.

## ఏయూలో మహిళలకు ఉచిత వైద్యశిబిరం

**ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నీలిమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో మహిళా అధ్యాపకులు, సిబ్బందికి ఉచితంగా పరీక్షలు జరిపారు. ఏయూ ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్.రామచంద్రం వైద్యపరీక్షలు చేయించుకొని శిబిరాన్ని ప్రారంభించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని విద్యార్థులను మంచి నైపుణ్యత వైపు ప్రోత్సహించడంలో మహిళా అద్యాపకులు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ సమీన్‌పాతిమా, సీఈఓ ఎస్.నీలిమ, మహిళా సంక్షేమ కమిటీ కన్వీనర్ ఎం.శ్రీదేవి, కోకన్వీనర్ డి.శిరీష తదితరులు పాల్గొన్నారు.


ఏయూలో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న వీసీ రామచంద్రం

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం

**నర్సాపూర్, మార్చి 8, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ నర్సాపూర్ స్నేహబంధు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, రేషన్ డీలర్లు, వృద్ధాశ్రమ నిర్వాహకులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బుచ్చేష్‌యాదవ్ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బుచ్చేష్‌యాదవ్, జైపాల్, నర్సింహ్మారెడ్డి, శ్రీకాంత్, హరిగుప్త, అనిల్‌కుమార్, సుధాకర్, ఆనంద్‌కుమార్. రజినీ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

**రామాయంపేటలో మహిళా కార్మికులకు...**

**రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 8, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రెడ్‌క్రాస్ సొసైటీ మెదక్ శాఖ ఆధ్వర్యంలో మహిళాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం నాడు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్‌చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ చేతులమీదుగా కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపల్‌లో పనిచేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులకు ఆరోగ్యపు, పరిశుభ్రత కిట్స్, క్వాలిటీ మాస్కులు పంపిణీ చేశారు. అంతేకాకుండా మహిళా కార్మికులను శాలుతాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో తమ మున్సిపల్ మహిళా సిబ్బందిని సత్కరించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ మెదక్ శాఖ చైర్మెన్ లయన్ ఏలేటి రాజశేఖర రెడ్డి, కౌన్సిలర్‌లు దేమె యాదగిరి, సుందర్‌సింగ్, చిలుక గంగాధర్, నాయ కులు చింతల యాదగిరి, చంద్రపు కొండల్‌రెడ్డి, దేవుని రాజు, దామోదర్ రావు, సతీష్‌రావు, లక్ష్మీనర్సయ్య, పాల్గొన్నారు.

## మహిళల పట్ల చిన్నచూపు చూస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

### నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్

**నర్సాపూర్, మార్చి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూస్తుందని బిజెపి నేత, మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వహయాంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అత్యాచారాలు, అఘయిత్యాలు, చైన్‌స్నాచింగ్ జరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. షీటీమ్‌ను ఏర్పాటు చేసినా మహిళల పట్ల దాడులు అత్యాచారాలు ఆగడం లేదన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు, ఆశ వర్కర్‌లకు వేతనాలు పెంచక వెట్టి చాకిరి చేయించుకుంటుందని మండిపడ్డారు. మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మురళీయాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజేందర్, బిజెపి పట్టణ అద్యక్షుడు ఆంజనేయులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**మొదటి దశ అభ్యాసాన్ని పూర్తి చేసుకున్న అధ్యాపకులు**

శామీర్‌పేట మార్చి8, ప్రభాతవార్త : ఫాస్టెస్ట్ ఫస్ట్ ద్రోణాస్ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ద్రోణలోని 50మంది అధ్యాపకులు మొదటి దశ అభ్యాసాన్ని పూర్తి చేసుకున్నారు. వీరంతా ట్రిపుల్ ఐటి హైదరాబాద్‌లో గుర్తింపు పొందారు. ప్రాజెక్ట్ ద్రోణ అనేది మొట్టమొదటి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్, ఎన్‌రిచ్‌మెంట్ ప్రోగ్రామ్. ఇది టాస్క్, ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ భాగస్వామ్యంతో హైసియా టాలెంట్ ట్రాన్స్ ఫర్మేషన్ చొరవ, ఈ కార్యక్రమం మూడు దశల్లో జరుగుతుంది. అధ్యాపకులు ఏఐ/ఎంఎల్ లేదా ఫుల్ స్టాక్ ,డిజిటల్ టెక్నాలజీ నైపుణ్యాలని నేర్చుకోవడానికి సమకాలీన అభ్యసన పద్ధతుల్లో నిమగ్నమవుతారు. కాన్సెప్ట్‌లని ఉపయోగిస్తూ వ్యాపార కేసులని ప్రత్యక్షంగా సమస్యా పరిష్కారం చేస్తారు. వృత్తిపరమైన నైపుణ్యాలని పెంచుకోవడం మీద దృష్టి సారించి ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ ప్రక్రియని కనుగొనడంలో అద్భుతమైన అనుభవం కోసం పరిశ్రమ సందర్శనలు హైసియా పరిశ్రమ మద్దతుని అందిస్తుండగా, టాస్క్ విద్యా సంస్థలని ఏకతాటిపైకి తెస్తోంది. ఈ కార్యక్రమానికి పలువురు పారిశ్రామిక ప్రముఖులు ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు.

## పేదరిక నిర్మూలనే భరోసా పార్టీ లక్ష్యం

**ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త:** అందరికి విద్య, వైద్యం సక్రమంగా అందిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందని భరోసాపార్టీ అధ్యక్షులు చింతల ఏసయ్య పేర్కొన్నారు. ఘట్‌కేసర్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే భరోసాపార్టీ అభ్యర్థులను ప్రకటిస్తామని, ఇప్పటికే 15 స్థానాలలో అభ్యర్థుల పేర్లు ఖరారు చేశామని ఆయన తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్య, వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. పేదలకు తమ పిల్లలను చదివించడం ఆర్థికంగా ఇబ్బందికరంగా మారిందని, ఫీజులు భారంగా మారి విద్యకు దూరం అవుతున్నారని పేర్కొన్నారు. మంచితనం, మానవత్వం ఆలోచన నుంచే భరోసాపార్టీ ఏర్పడ్డదని, పేదరికం నిర్మూనలకు తమ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు.

IN THE COURT OF THE HON'BLE I PRL JUNIOR CIVIL JUDGE CUM IV ADDL. METROPOLITAN MAGISTRATE: MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: L.B.NAGAR
O.S.NO.86 OF 2023
Between :
Kusuma Nagesh & Others ...Plaintiffs
AND
The Tahasildar/MRO & others ...Defendants
To
All Concerned ...Defendants No.2
NOTICE
Please take Notice that the Plaintiffs herein have filed the above suit against the Defendants for declaration of title and to declare the Plaintiffs are the legal heirs of Late Kusuma Shiva, who is the absolute owner and possessor of the below mentioned property. The above case is posted to on 16-03-2023 for any objection. Therefore the general public are hereby informed that if anybody having objections, you may appear before the Hon'ble Prl. Junior Civil Judge cum IV AMM, Medchal-Malkajgiri District, at L.B.Nagar on 16-03-2023 at 10.30 A.M. either in person or through an Advocate, otherwise, the matter will be decided in your absence as exparte.
SCHEDULE PROPERTY
All the piece and parcel of land and semi finished house Sy.No.863/E, admeasuring 159 Sq.Yards, situated at Venkata Sai Nagar, Phase-II, Koremula Village, Chowdariguda Gram Pranchayath, Ghatkesar Mandal, Medchal Malkajgiri District (formerly Ranga Reddy District), under Chowdariguda Gram Panchayath, Registration Sub-District Narapally, Ranga Reddy District and bounded by: North: Neighbours Plot, South: Plot No.2, East: Owners Land, West: 25' wide Road.
//By Order of the Hon'ble Court//
M/s.B.AMAR, Advocate
R/o. H.No./2-3-215/1, Satyanagar, Opp: Toyota Show Room, L&T Road, Uppal, Hyderabad- 500 039, Telangana State.
Cell No.9393013637.


అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చేవెళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి


మహిళలను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు


నందిగామ పోలీస్ స్టేషన్‌లో మహిళలను సన్మానించిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య,మాధవి దంపతులు


చెన్నారం గ్రామంలో మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్న మహిళాలు


శంకర్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ్‌నగర్ కాలనీలో మహిళా దినోత్సవం జరుపుకుంటున్న గృహా యజమానులు


మొయినాబాద్ సురంగల్ గ్రామంలో మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం


మొయినాబాద్ మండల సమాఖ్య భవనంలో మహిళ దినోత్సవం


తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం


ఎమ్మెల్యేకు కేక్ తినిపిస్తున్న మహిళలు...


మహిళ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు.


మున్సిపల్ కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం


మహిళా దినోత్సవం సందర్భంగా షాబాద్ ఎస్‌బిఐ బ్యాంకులో మేనేజర్ సరస్వతి మహిళా సంఘాలతో కలిసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్న దృశ్యం


పిఏసిఎస్‌లో మహిళా దినోత్సవ వేడుకల దృశ్యం


మహిళలను సన్మానిస్తున్న పాలమూరు ట్రస్ట్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి దంపతులు.

# మానవ సృష్టికి మూలం మహిళలు

**చేవెళ్ళ మండలంలో**

**చేవెళ్ళ,మార్చి 8, ప్రభాతవార్త :** మానవ సృష్టికి మూలం మహిళలని, మహిళలను గౌరవించాల్సిన భాధ్యత మనందరిపై ఉందని చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి మాట్లాడుతూ స్త్రీ మూర్తికి ఎమిచ్చిన రుణం తీర్చు కోలేమని, స్త్రీ మూర్తుల సేవలు వెలకట్టలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ టెకులపల్లి శ్రీనివాస్ యాదవ్,గ్రామ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, వార్డు మెంబర్‌లు,గ్రామ పంచాయతీ సిబ్బది తదితరులు పాల్గొన్నారు.

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో**

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 8,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం మహిళ దినోత్సవాన్ని ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, బీజెపి మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్యలు పలువురు మహిళ ప్రజా ప్రతినిధులు, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లను శాలువాలతో సన్మాణించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. సమాజం లో మహిళలకు మంచి గుర్తింపు వచ్చే విదంగ పని చేయా లని తెలిపారు. సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకం గ ఉంటుందని వారు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజ ప్రతినిధులు, నాయకులు మహిళలు పాల్గొన్నారు.

**నందిగామ మండలంలో**

**నందిగామ మార్చి8,ప్రభాతవార్త :** స్త్రీ మహోన్నత శక్తి స్వరూపిణీ అని,మహిళలు కంటతడి పెడితే అరిష్టమని నందిగామ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య,మాధవి దంపతులు అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నందిగామ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందిని సిఐ రామయ్య,మాధవి దంపతులు శాలువాలు వేసి సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...త్యాగానికి మరో రూపం స్త్రీ అన్నారు.వివిధ రంగాలలో అద్భుత ప్రతిభను చాటుతున్న యావత్ మహిళా లోకానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకల్లో ఎఎస్ఐ గోపాల్,సన్మాన గ్రహీతలు,మహిళ కానిస్టేబుళ్ల సహన,హేమలత, ఎల్.స్వాతి,బి.స్వాతి,నాగేశ్వరీ, కార్యాలయంలోని మహిళా సిబ్బంది తదితరులున్నారు.

**మొయినాబాద్ మండలంలో**

**మొయినాబాద్, మార్చ్ 8, ప్రభాతవార్త :** మహిళలు లేకుంటే మానవ మనుగడనే ఉండేది కాదని ఆల్‌ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు భ్యాగరి రాజు అన్నారు, మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామంలో గ్రామ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బుదవారం మహిళా దినోత్సవ సందర్భంగా గ్రామంలోని మహిళలను సన్మానించారు, ఈ సందర్భంగా భ్యాగరి రాజు మాట్లాడుతూ సృష్టిలో స్త్రీ జాతి లేకుంటే మానవ మనుగడనే ఉండేది కాదన్నారు, మహిళ దినోత్సవ సందర్భంగా గ్రామంలోని సర్పంచ్ గడ్డం లావణ్య అంజిరెడ్డి, వార్డు సభ్యులను తధితరులను గ్రామ అంబేద్కర్ సంఘం తరుపున సన్మానించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మాజి అధ్యక్షులు కర్రోళ్ల దన్‌రాజ్, రామగళ్ల రాజు, రామగళ్ల గిరిబాబు, కర్రోళ్ల రమేష్, అంబేద్కర్ సంఘం కార్యాదర్శి భ్యాగరి రాజు, ఎల్లని అశోక్ గౌడ్,మాల అనిల్, కర్రోళ్ల శ్రీధర్, తదితరులు ఉన్నారు.

**మండల మహిళ సమాఖ్య భవనంలో**

మొయినాబాద్ మండల సమాఖ్య భవనంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిలుగా డిపిఎమ్ స్వర్ణలత హజరై వారు మాట్లాడుతూ ..మహిళలు సమాజంలో పురుషులతో సమానంగా సమానత్వం సాధించడానికి మన సంఘం యొక్క ప్రోత్సాహం ఎంతో ఉందని గుర్తుచేశారు, మహిళలందరం కలిసి సమిష్టిగా ఉండి అన్ని రంగాల్లో ముందుకేళ్లాలన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ మ్యానేజర్ నికిల్, ఉత్తమ ప్రతిభ కనబర్చిన మహిళ సంగాలకు బహుమతులు అందజేశారు, ఎపిఎమ్ రవిందర్, అధ్యక్షురాలు మంగమ్మ, బార్గవి, అశ్వని, స్వేత, సిపిడబ్లూ నిర్మల, జంగయ్య, రమేష్, మల్లేష్, పి. జంగయ్య, సంఘాల సభ్యులు పాల్గోన్నారు,

**తలకొండపల్లి మండలంలో**

**తలకొండపల్లి మార్చి8,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మహిళలను శాలువాతో సన్మానించారు.అనంతరం ఎన్‌పిఎ పైన మహిళలతో గ్రామ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి,ఉప సర్పంచ్ వరలక్ష్మీ, రామాంజనేయులు వార్డు సభ్యులు మల్యా నాయక్, జ్యోతి, సునీత ,సిసిఎల్ విజయలక్ష్మీ,అంగన్‌వాడీ టీచర్ అనంతమ్మ,ఆశావర్కర్లు,యాదమ్మ,శివలక్ష్మీ,అలీఫా,భారతమ్మ,మహిళలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

**పోలీస్ స్టేషన్ ఆవరణలో**

తలకొండపల్లి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో బుధవారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పద్మ కానిస్టేబుల్‌ను శాలువాతో ఎస్సై వెంకటేష్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్టేషన్లో ఉన్న మహిళా కానిస్టేబుల్ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమెను గౌరవించే విధంగా సన్మానించినట్లు తెలిపారు.ప్రభుత్వ విధుల్లో మహిళలు పురుషులచే భేదం లేకుండా నిర్వహించవలసి ఉంటుందన్నారు.పద్మ తమ విధులను సక్రమంగా నిర్వహించడం అభినందనీయమని ఆయన కొనియాడారు.కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

**షాద్‌నగర్ మండలంలో**

**షాద్‌నగర్, మార్చి 8, (ప్రభాతవార్త) :** సృష్టికి ప్రతిరూపమైన మహిళలను మరిస్తే మనుగడే శూన్యమవుతుందని ఎందరో మహానుభావులు పెర్కొంటున్నారు. అనాదిగా ఎందరో కవులు స్త్రీ మూర్తి యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెపుతునే ఉన్నారు. అలాంటి స్త్రీ మూర్తిని ఘనంగా సన్మానించి పలువురికి ఆదర్శంగా నిలుపుతున్నారు పలువురు రాజకీయ నాయకులు, పలు సంఘాల వారు. నేడు అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ నియోజకవర్గంలో పలువురు స్త్రీమూర్తులకు ఘన సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు.

**కమ్మ సేవ సంఘం ఆధ్వర్యంలో...**

షాద్‌నగర్ కమ్మ సేవ సంఘం ఆధ్వర్యంలో మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక శివమారుతి దేవాలయం మందిరంలో మహిళలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను మహిళలందరు కలిసి కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ... మహిళా సాధికారత దిశగా నడిపించడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా రాణిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మారుతున్న కాలాన్ని అనుగుణంగా అటు రాజకీయాల్లో ఇటు ఉద్యోగాలలో, స్వయం ఉపాధిలో పురుషులకు దీటుగా రాణిస్తూ తోటి మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. అనంతరం మహిళలను, మహిళ కౌన్సిలర్లను శాలువాలతో ఘనంగా సత్కారించారు. అనంతరం మహిళలకు కమ్మ సేవ సమితి వారు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ ఎం.ఎస్.నటరాజన్, పాతూరి వెంకట్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ ఆధ్వర్యంలో....**

మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులను వారు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... మహిళా సాధికారతే సమానత్వ భారత్ అని ఆయన పేర్కొన్నారు.. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బాబయ్య, మిథున్‌రెడ్డి, భూపాల చారి, వెంకటేశ్వర్‌రెడ్డి, మల్‌చలం మురళీ, చెట్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**పాలమూరు ట్రస్ట్ ఆధ్వర్యంలో**

మాతృమూర్తులు చాలా గొప్పవారని, తల్లిగా, చెల్లిగా, ఇల్లాలిగా, ఉద్యోగినిగా, అధికారిగా, రాజకీయా నాయకురాలిగా సమాజంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పార్చుకొని ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని పాలమూరు ట్రస్ట్ చైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలమూరు ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక ఏఎస్‌పీ కన్వెన్షన్ హాల్ సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న స్త్రీ మూర్తులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాలమూరు ట్రస్ట్ చైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... మాతృమూర్తులను గౌరవిద్దాం... సమాజాన్ని కాపాడుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన తహసీల్దార్ నాగలక్ష్మీ, సేవిక సమితి నాగిళ్ల అరుణ, ఉపాధ్యాయురాలు భగవతి, ఎస్‌బీఐ మేనేజర్ సుచరిత, కెనరా బ్యాంకు మేనేజర్ శ్యామల రాణి, మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల చంద్రకళలను ట్రస్ట్ ద్వార ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**శంకర్‌పల్లిలో**

**శంకర్‌పల్లి, మార్చి 8, ప్రభాతవార్త :** ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మిప్రవీణ్‌కుమార్ మున్సిపల్‌లో పనిచేస్తు_న్న మహిళా కార్మికులను శాలువాతో సత్కారించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్, సిబ్బంది చైర్‌పర్సన్ విజయలక్ష్మిప్రవీణ్‌కుమార్‌ను పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మహిళా కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యురాలు పాల్గొన్నారు.

**యాచారం మండలంలో**

**యాచారం, మార్చి 8 ప్రభాతవార్త :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని డిసిసిబి డీజీఎం ఉదయశ్రీ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని సొసైటీ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. డిసిసిబి డీజీఎం ఉదయశ్రీ, ఏజీఎం ఉదయశ్రీ, డైరెక్టర్లు మక్కపల్లి స్వరూప శ్రీనివాస్, కొండాపురం కలమ్మ, మద్దెల శశికళ, మాధవి, సహకార సంఘం సహాయకురాలు అమృతమ్మలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థికంగా ఎదగాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో నాగరాజు, డైరెక్టర్లు పాశ్చ భాషా, క్యాషియర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో**

యాచారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఎంపిపి కొప్పు సుకన్య భాషా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కేక్ కట్ చేసి వైద్య బృందం, సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు ప్రియాంక, గ్రామపంచాయితీ సిబ్బంది, వైద్య సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో షబ్ ఎ బరాత్ వేడుకలు


ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

**కడ్తాల్, మార్చి 8 ప్రభాతవార్త :** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో షబ్ ఎ బరాత్ పర్వదిన వేడుకలను మంగళవారం రాత్రి ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కడ్తాల్ మండల కేంద్రంలోని మసీదు ఖుబా, మసీద్ అర్షద్‌లలో ఇమామ్‌లు జహిరుద్దిన్, తహజం ఆలంల ఆధ్వర్యంలో నమాజు చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాత్రంతా జాగరణ చేసి ఖురాన్ పఠనం గావించారు. ప్రపంచంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలు అభివృద్ధి చెందాలని అల్లాహ్ ని ప్రార్థించారు. షబ్ ఎ బరాత్ సందర్భంగా మసీదు కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో మసీద్ కమిటి అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్, అహమద్ జాని, ఉపాధ్యక్షుడు జావిద్, అబ్దుల్ వాహబ్, జహంగీర్‌బాబా, గౌస్, ఇర్షాద్, మహిబూబ్ అలీ, యూసుఫ్, హిమాయత్ అలీ, అశ్రఫ్, యూనుస్, నిజాం, మోహిన్, అనీస్, ఇద్రిస్, ఆమేర్, ఖలీద్, మదార్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందించాలి


సైన్స్ ఫేర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 8,(ప్రభాతవార్త):** విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. బుధవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో దక్ష పాఠశాలలో జరిగిన సైన్స్ ఫేర్ కార్యక్రమంలో ఎమ్మెల్యేయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు చేసిన పరికరాలను ఆయన పరిశీలించారు. విద్యార్థి ధశలోనె పిల్లల భవిష్యత్తు ముడిపడి ఉంటుందని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు శ్రద్ధ వహించి పిల్లలకు మంచి చదువులు నేర్పితే వారు భవిష్యత్తులో ఎంతో ఎత్తుకు ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వెంకటస్వామి. బాబురావు, బాల్‌రాజు, గోపాల్,పాఠశాల కరస్పాండెంట్ రమేష్, ప్రిన్సిపల్ శ్రీధర్, పిఏసిఎస్ డైరెక్టర్ జబ్బార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు హాఫీజ్, శ్రీధర్‌రెడ్డి, నాయకులు కొండి యాదయ్య, అక్రమ్, మాణెయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## తాను లేకున్న ఇతరులకు వెలుగునిస్తూ..

**కళ్లుదానం చేసిన మృతుడు జాంగారి మహేందర్**

**నందిగామ మార్చి8,ప్రభాతవార్త :** హోలీ పండుగ రోజున జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలైన జాంగారి మహేందర్ (25) కళ్లను కుటుంబ సభ్యులు ఎల్‌వి ప్రసాద్ ఇన్స్టిట్యూట్‌కు దానం చేసినట్లు మృతుని సోదరుడు నందిగామ హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్ జాంగారి రాములు తెలిపారు.నందిగామ మండల శివారు సరిహద్దులోని ఓ వెంచర్‌లో విధులు ముగించుకొని స్కూటీపై వస్తున్న మహేందర్ ఎదురుగా వస్తున్న మరో వాహనం ఢీకొని తలకు బలమైన గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం హైదారాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.పరిస్థితి విషమించిన మహేందర్ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరైయ్యారు.కుటుంబ సభ్యులు,ఆస్పత్రి వర్గాలతో మాట్లాడి మహేందర్ కళ్లు దానం చేశారు.ఆయన ఈ లోకం నుండి శాశ్వతంగా వెళ్లిన ఆయన కళ్లు మరోకరికి చూపు నివ్వడం మాకు కొంచెం సంతృప్తి నిచ్చిందని సోదరుడు జాంగారి రాములు విచారం వెలిబుచ్చారు.

## ఆహ్లాదం...ఆధ్యాత్మికం

**-కనువిందు చేస్తున్న రేణుక ఎల్లమ్మ దేవాలయం**


పచ్చని పంట చెళ్ల నడుమ కొలువుతీరిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం

**నందిగామ మార్చి8,ప్రభాతవార్త :** కొలిచె భక్తుల కొంగు బంగారమై వెలుగొందుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ప్రకృతి రమణీయతను ఉట్టి పడుతూ చూపరులను కనువిందు చేస్తుంది. నందిగామ మండలం మేకగూడ గ్రామ శివారులో ప్రముఖ సంఘ సేవకులు కంకంటి అనంతరెడ్డి తన వ్యవసాయ పోలంలో గ్రామ దేవత దేవాలయాన్ని నిర్మించారు. మేకగూడ నుండి నాట్కో ల్యాబ్ పరిశ్రమకు వెళ్లే దారిలో చుట్టూ గ్రీన్ తివాచీ పరిచినట్లు పచ్చని పంట చేళ్ల నడుమ కొలువు తీరిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవత ఆలయం వచ్చి పోయే బాటసారులను అమితంగా ఆకర్షిస్తుంది.

## రేవంత్‌రెడ్డిని కలిసిన ప్రభాకర్ రెడ్డి


టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ప్రభాకర్ రెడ్డి

**తలకొండపల్లి మార్చి8,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు.ఇటీవల తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన దోకూరు ప్రభాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని కాంగ్రెస్ శ్రేణులను కలిసికట్టుగా ఉంచి పని చేయాలని ఆయన కోరారు.అనంతరం దోకూరు ప్రభాకర్ రెడ్డిని అభినందించారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మాజీ ఎంపి మల్లు రవి,కాంగ్రెస్ ఆమనగల్ బ్లాక్ అధ్యక్షుడు యాట నరసింహ,ఉన్నారు.

## సామాజిక ఉత్పత్తిలో మహిళలను భాగస్వాములను చేయాలి

**-భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పైమీద బేగం**


సమావేశంలో మాట్లాడుతూ భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పైమీద బేగం

**చేవెళ్ళ,మార్చి 8, ప్రభాతవార్త**

సామాజిక ఉత్పిత్తిలో మహిళలను భాగస్వాములను చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పైమీద బేగం డిమాండ్ చేశారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పైమీద బేగం మాట్లాడుతూ మహిళలు హక్కుల కోసం ఉపాధి కోసం, ఉద్యోగ భద్రత కనీస వేతనం కోసం ఉద్యమం చేయాలన్నారు. అనేక పోరాటాల స్పూర్తితో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును బిజెపి ప్రభుత్వం పక్కన పెట్టిందన్నారు. నిత్యం మహిళలు ఎదుర్కొంటున్న వివక్ష అసమానతలు హింసపై పోరాటాలు చేయాలన్నారు. పరిశ్రమల్లో మహిళల పరస్థితి దీనంగా ఉందన్నారు. ఉద్యోగ భద్రత కనీస వేతనాలు లేవన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ భారతదేశంలో నిమిషానికి 16 మంది మహిళలపై హత్యచారాలు జరుగుతున్నాయని, పాలకులు ఏ విధంగా స్పందించడం లేదన్నారు. బిజెపి ప్రభుత్వం హయంలోనే మహిళలపై దాడులు జరగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామస్వామి, జిల్లా కార్యదర్శులు వడ్ల సత్యనారాయణ, జైపాల్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్‌గౌడ్,ప్రజానాట్యమండలి జిల్లా గౌరవ అధ్యక్షుడు సూబాన్‌రెడ్డి, చేవెళ్ల మండల సిపిఐ కార్యదర్శి సత్తిరెడ్డి,మొయినాబాద్ మండల కార్యదర్శి శ్రీనివాస్, గండిపేట్ మండల కార్యదర్శి బాబురావు, శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, మండల మహిళా సంఘం నాయకురాలు మాధవి, విజయలక్ష్మి, మీనాక్షి, సాయిల్ అమ్మ, అనసూయ, సిపిఐ సీనియర్ నాయ కులు షౌరీలు, గీత పనివారల సంఘం ప్రధాన కార్యదర్శి క్రిష్ణాగౌడ్, నాయకుల శివ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్‌లో ఘనంగా హోలీ వేడుకలు



**తలకొండపల్లి మార్చి8,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో యువతతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్న జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు ఎండి ముజీబుర్ రహ్మాన్ ,గ్రామ ఉప సర్పంచ్ అజీజ్ ,ఎంపిటిసి అంబాజీ ,విష్ణువర్ధన్ యాదవ్‌లు హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. హోలీ వేడుకల్లో పాల్గొన్న వారిలో గోపాల కృష్ణ, తిరుపతి కృష్ణయ్య గౌడ్,కల్వకోల్ శ్రీనివాసులు, ఎం.అశోక్,శ్రీకాంత్, ఆంజ నేయులు,లింగం, మణికంఠ, రాధాకృష్ణ,యుగంధర్ గౌడ్,మారుతి గౌడ్, కృష్ణ,శేఖర్,బాల్ రాజ్,తిరుపతయ్య, రాజు,మారుతి ,రాజు,వెంకటయ్య, విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మహిళా మృతి

**షాబాద్, మార్చి 8, ప్రభాతవార్త :** గుండెపోటుతో మహిళ మృతి చెందిన సంఘటన అంతారం గ్రామంలో చోటుచేసుకుంది. షాబాద్ మండల పరిధి లోని అంతారం గ్రామానికి చెందిన సిరిగిరి జంగమ్మ(38) బుధవారం ఇంటి వద్దనే గుండెపోటుకు గురై మృతి చెందింది. మృతురాలు భర్త 5సం వత్సరాల క్రితమే మృతి చెందడంతో తన కష్టంతోనే ముగ్గురు పిల్లలను పోషిస్తూ కుటుంబాన్ని నడిపిస్తుంది. బుధవారం గుండెపోటుతో జంగమ్మ కూడా చనిపోవడంతో ముగ్గురు పిల్లలు అనాథలుగా మిగిలారు. దీంతో ఆ ముగ్గురు పిల్లలు జీవితాలు ఆగమ్యగోచరంగా మారాయి. జంగమ్మ మృతి తో గ్రామంలో విషదచాయాలు అలుముకున్నాయి.

## మోహన్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మల్లేష్

**యాచారం, మార్చి 8 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గునగల్ గ్రామానికి చెందిన బాసని మోహన్‌రెడ్డి మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ బుధవారం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భాదిత కుమారుడు, పిఇటి అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవరెడ్డి, వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యాచారం సింగిల్ విండో రాజేందర్‌రెడ్డి, డైరెక్టర్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష, ముజాకీర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా గ్రామానికి చెందిన రైతుబంధు సమితి అధ్యక్షుడు కొంగళ్ల జోగిరెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి ఇటీవల మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లి జోగిరెడ్డిని క్యామ మల్లేష్ పరామర్శించారు. రామచంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ ఉదయశ్రీ ఉన్నారు.


రాఘవరెడ్డిని పరామర్శిస్తున్న క్యామ మల్లేష్

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా
# మురళీకృష్ణ గౌడ్ నియామకం

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్‌ను రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియామించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ గౌడ్ మాట్లాడుతూ...నాపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి హృదయాపూర్వక దన్యవాదాలు తెలియజేశారు. వికారాబాద్ జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించి పార్టీ పటిష్టకై శయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. అలాగే నా ఎదుగుదలకు సహకరించిన మాజీ పార్లీమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఇన్‌చార్జీ కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు సదానంద్ రెడ్డి, సినియర్ నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ పటిష్టకై శయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



మహిళలను సన్మానించిన న్యాయమూర్తులు

మేడ్చల్, మార్చి 9. ప్రభాతవార్త :
మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మేడ్చల్ కోర్టు న్యాయ మూర్తులు ఆర్ లావణ్య, కె పార్థసారది అన్నారు. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మండల న్యాయ సేవా సంస్థ సౌజన్యంతో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాణ కలిగి, అన్ని రంగాల్లో పోటీ పడి రాణించాలని అన్నారు. సమాజంలో మహిళ పాత్ర ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలిపారు. భయపడకుండా అన్యా యాన్ని ఎదిరించి నిలబడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, మేడ్చల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఏపిపి సుగణ దేవి, ఉపాధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, న్యాయవాది శ్రీనివాస్‌రావు, వార్డు సభ్యులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## కార్పొరేషన్‌కు లక్షలాది రూపాయల ఆస్తి పన్ను నష్టం : అనిల్‌రెడ్డి



పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి అధ్యక్షుడు అనిల్‌రెడ్డి

బోడుప్పల్, మార్చి 9 (ప్రభాతవార్త):
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో కమర్షియల్ భవన సముదాయాలకు రెసిడెన్సియల్ ఇళ్ల మాదిరిగా ఆస్తి పన్ను వసూలు చేస్తుండటంతో కార్పోరేషన్‌కు లక్షలాది రూపాయల నష్టం జరుగుతుందని బిజెపి నగర అధ్యక్షుడు నమిలికొండ అనిల్‌రెడ్డి పేర్కొన్నారు. కమర్షియల్ భవనాలకు చట్ట ప్రకారం పన్ను వసూలు చేయాలని కోరుతూ మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ హైవే, పీర్జాదిగూడ రోడ్డు, బోడుప్పల్ రోడ్డు, చెంగిచెర్ల రోడ్డులో వందలాది కమరిన్షయల్ భవనాలు ఉన్నాయని వాటికి చట్ట ప్రకారం ఆస్తి పన్ను వసూలు చేయాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి సుమారు రూ.50, 60 లక్షల అద్దెలు వచ్చే భవనాలకు కూడా కేవలం రూ. 12 నుండి 15 వేలు మాత్రమే ఆస్తి పన్ను వసూలు చేస్తున్నారని తెలిపారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## శరత్‌కుమార్‌రెడ్డి బిజెపిలోకి..

దోమ.మార్చి 9 ప్రభాతవార్త :
గత ఏడు సంవత్సరాలుగా పర్గి నియోజక వర్గంలోని కెఎస్ఆర్ ట్రస్టు ద్వారా అన్ని గ్రామాల్లో పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తున్న దోమ మండలం మోత్కూర్ గ్రామానికి చెందినశరత్‌కుమార్‌రెడ్డి ఎట్టకేలకు బిజెపి పార్టీలో చేరుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా అన్ని పార్టీల కార్యకర్తలతోకలుపుకొని సేవా కార్యక్రమాలు చేశారు. ప్రస్తుతం తనకంటు ఒక పార్టీ నీడ ఉండాలని పార్టీతోనే ప్రజలకు సేవ చేయవచ్చని నిశ్చయించుకొని ముందుకు వచ్చారు. ఈ విషయంపై గురువారం నాడు మోత్కూర్ గ్రామములోని తన నివాసంలో ముఖ్యనాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులతో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మానానమ్మ, మాతాతయ్యలు ఆర్ఎస్ఎస్‌శాఖలో పని చేశారని వారి సిద్దాంతాలు, ఆశయాలకు అనుగునంగా తాను బిజెపి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. తాను మూడు వయస్సు నుండి మాపెద్దల సంకల్పంతో ఆర్ఎస్ఎస్ శాఖ, బిజెపి సిద్దాంతాలునేర్చుకున్నాని అన్నారు. అతి తొందరలో మంచి రోజు చూసుకొని పెద్ద ఎత్తున అదికారికంగా పెద్దవారి సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో పర్గి గడ్డపై బిజెపి కాశాయ జెండా ఎగురవేయడం కాయమని అన్నారు. బిజెపిపార్టీ అదిష్టానం ఎవ్వరికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినవారికి ఇదే ప్రోత్సాహంతో పనిచేసి ఎమ్మెల్యేను గెలిపించుకుంటామని పేర్కొన్నారు. బారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాదరావు మాట్లాడుతూ శరత్ కుమార్‌రెడ్డి బిజెపిపార్టీలో చేరడం ఎంతో సంతోసం అని, శుభపరినామమని అన్నారు. శరత్‌కుమార్‌రెడ్డి గారి నానమ్మ రమాదేవి నేను చిన్నతనంలో ఉన్నప్పుడే పర్గినియోజకవర్గంలో జనతాపార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటి చేశారని గుర్తు చేశారు. రమాదేవి గారు పేద బడుగు బలహినులను అందరిని కలుపుకొని పోయెవారని వారి ఆశయాలను సాదించుటకు శరత్‌కుమార్‌రెడ్డి పార్టీలో చేరడంతో ఎంతో మంచిదని అన్నారు. పార్టీ టికెట్ ఎవ్వరికి వచ్చిన చిన్నపెద్ద తేడా లేకుండా అందరు పార్టీ కోసం పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కెఎస్ఆర్ ట్రస్టు చైర్మెన్ రాజేశ్వరమ్మ, మోత్కూర్ సర్పంచ్ కేశవులు, దోమ మండల పార్టీఅధ్యక్షులు శేరిరాంరెడ్డి, తాండుర్ మురళీక్రిష్ణ, ఘనాపురం వెంకటయ్య, మేకల యాదయ్య, కుల్కచర్ల అంజిలయ్య, ప్రకాశ్‌రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీకాంత్, కండక్టర్ మల్లయ్య, మాజి సర్పంచ్ సారంగి, మోత్కూర్ క్రిష్ణ, ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గోన్నారు.



విలేఖరుల సమావేశంలో శరత్‌కుమార్‌రెడ్డి. ప్రహ్లాదరావు

# చెరువులను పరిశీలించిన ఇరిగేషన్ ఎఈ కార్తీక్

**-మరమ్మతులపై ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తమన్న వైనం**

నందిగామ మార్చి9, ప్రభాతవార్త :
నందిగామ మండలం చేగూరు గ్రామ పంచాయతీ రెవెన్యూ పరిధిలో గల చెరువులను గురువారం ఇరిగేషన్ అధికారి కార్తీక్ పరిశీలించారు. చెరువుల మరమ్మతుల గురించి ఈనెల 3 వ తేదిన చెగూరు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మంకాల శ్రీశైలం గ్రామస్థులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. మరమ్మతుల విషయమై స్పందించిన ఇరిగేషన్ అధికారులు స్పందించి మోడెంకుంట, కందేరావు (కర్ణం) కుంట ఓరంబాయి చెరువు కట్టలతో పాటు తూముల వద్ద లీకేజీలపై, చెరువు ఎఫ్‌టిఎల్‌లో అక్రమ కట్టడాలపై చర్యల కోసం జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసికెళ్తామని ఇరిగేషన్ ఎఈ తెలిపారు. చెరువుకట్టలపై ఎపుగా పెరిగిన ముండ్ల కంప చెట్లును తొలగింపజేస్తామన్నారు. పరిశీలనలో ఇరిగేషన్ ఎఈ వెంట చెగూరు ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మంకాల శ్రీశైలం, గోస్తి బాల్ రాజు, ఎలికట్టె చంద్రయ్య, కావలి భీమయ్య, తుక్కు గూడెం అంజనేయులు, మంకాల కృష్ణ, మంకాల లక్ష్మయ్య, గ్రామస్థులు తదితరులున్నారు.



చెగూరులో చెరువు కట్టలను పరిశీలిస్తున్న ఇరిగేషన్ ఎఈ కార్తీక్ తదితరులు

# ప్రపంచంలో సేవకు మారుపేరు మహిళలే

**- ఏఐటియుసి జిల్లా కన్వీనర్ విజయలక్ష్మి పండిత్**




మహిళల కార్మికులను సన్మానిస్తున్న జిల్లా కన్వీనర్ విజయలక్ష్మి పండిత్.

తాండూరు, మార్చి 9, ప్రభాతవార్త:
ప్రపంచంలో సేవకు మారు పేరు మహిళలేనని ఏఐటియుసి జిల్లా కన్వీనర్, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ అన్నారు. తాండూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఏఐటియుసి జాతీయ మహిళా సమాఖ్య ఆద్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా కన్వీనర్ విజయలక్ష్మిపండిత్ పాల్గొని మహిళలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రపంచంలో సేవకు మారుపేరు మహిళలేనని, ఏరంగంలోనైనా మహిళలే కీలకంగా ఉన్నారని, మహిళలు సేవారంగానికి ప్రతిరూపాలని అన్నారు. మహిళల స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం, సమాన అవకాశాల కోసం, సమాన పనికి సమాన వేతనం కోసం నేటికి మహిళలు పోరాడుతూనే ఉన్నారన్నారు. ఉన్ని విధాలుగా మహిళలను అణచివేసిన, మహిళలపై దౌర్జన్యాలకు పాల్పడినా, అవమానాలకు గురి చేసినా ఏమాత్రం తగ్గకుండా ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రస్తుతం మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాలు, ఆగాయిత్యాలు పెచ్చరిల్లు తున్నాయని, దీని కారణంగా మహిళలు స్వేచ్ఛను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పురుషులకు దీటుగా మహిళలు అన్నిరంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటున్నారని, అయినప్పటికి ఇంకా ఇంట్లో బయట మహిళలపై వివక్ష, వేదింపులు కొనసాగడం దురదృష్టకరమని ఆమే అన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఈ మహిళా దినోత్సవ స్ఫూర్తిగా మహిళలు మరింత చైతన్య వంతులుగా, ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళా కార్మిక నాయకులను, కార్మికులను ఘనంగా సన్మానించారు.

# యువమేధస్సుల ఆవిష్కరణలతో ఆర్థిక వ్యవస్థ మెరుగు

ఘట్‌కేసర్, మార్చి 9, ప్రభాతవార్త:
విద్యార్థులు ఇంజనీరింగ్, సాంకేతికత రంగాల్లో సృజనాత్మకతమైన ఆవిష్కరణలు చేయాలని రాష్ట్ర ఉన్నత, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నవీన్‌మిట్టల్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో గురువారం జాతీయస్థాయి టెక్నోఫెస్ట్ దక్ష-2023 కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న టెక్నో ఉత్సవ్‌ను ఆయన జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభోత్సవం చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ఆవిష్కరణలు చాటేందుకు జాతీయ ఉత్సవాలు ఉపకరిస్తాయని, అందుబాటులో ఉన్న అవకాశాలను ఉపయోగించుకోవడానికి యువ మేధస్సులు నవీకరించబడటం ద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పెరుగుదలకు దోహదపడుతుందన్నారు. హైదరాబాద్ డిఎంఆర్ఎల్ మాజీ సంచాలకులు జి.మధుసూధన్‌రెడ్డి, గ్లోబల్‌డెలివరీ-క్లౌడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ జనరల్ మేనేజర్ కె.సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ టెక్నో, కల్చరల్ ప్రోగ్రామ్‌ల పాత్రపై అవగాహన కల్పించారు. సామాజిక నైపుణ్యాలు మెరుగుపరచడానికి నెట్‌వర్కింగ్‌ను రూపొందించడానికి ఉపయోగించాలని సూచించారు. విద్యార్థులు వివిధ రంగాల్లో ప్రాథమిక అంశాలను బలోపేతం చేయడం, ప్రాముఖ్యతపై తెలియజేసి ప్రయోగాల ద్వారా పరిశ్రమల, విద్యాసంస్థల మధ్య అంతరాన్ని తగ్గించడానికి వేదిక చేసుకోవాలన్నారు. టెక్నో ఫెస్ట్‌లో నిర్వహిస్తున్న 175 అంశాలలో వివిధ రాష్ట్రాల నుంచి 3,727 రిజిస్ట్రేషన్లు రాగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈసందర్భంగా అతిథులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన వివిధ ప్రదర్శన శాలలను నవీన్‌మిట్టల్ తిలకించి వివరాలు తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఏయూ ఉపకులపతి ఎస్.రామచంద్రం, రిజిస్ట్రార్ సమీన్‌పాతిమా, సీఈఓ ఎస్.నీలిమ, కన్వీనర్ టి.అనిల్‌కుమార్, కోకన్వీనర్ పి.రవికాంత్‌రాజు, పలువురు డీన్లు, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



ఏయూలో జాతీయస్థాయి టెక్నోఫెస్ట్ దక్ష ప్రారంభించి మాట్లాడుతున్న ఉన్నత, సాంకేతికవిద్యాశాఖ కమిషనర్ నవీన్‌మిట్టల్

# విద్యార్థుల సమస్యల పై ప్రశ్నిస్తే పరీక్షకు నిరాకరణ

**-ప్రశ్నించడమే పాపమా, కళశాలనా ! ఖైదీల బందిఖానానా ?**

**-ఎబివిపి రాకేష్ పై కక్షగట్టిన కాలేజ్**

మొయినాబాద్ మార్చి, 9, ప్రభాతవార్త :
విద్యార్థుల సమస్యలపై కళశాల యాజమాన్యాన్ని ప్రశ్నించునందుకు పగబట్టి కక్షసాధింపు దిశగా విద్యార్థిని పరీక్షా కేంద్రానికి ఆలస్యంగా అనుమతిస్తూ.. అసలు పరీక్ష ఏలా రాస్తారో చూస్తా అంటు బేధిరింపులు చేస్తున్న మండలంలోని ఒ కళశాల ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తుంది. ఈ సంఘటన అలస్యంగా వెలుగులోకి వచ్చింది, మొయినాబాద్ మండలంలోని ఎన్కేపల్లి గ్రామ రెవెన్యూలో గల జేబిఐఈటి కళశాలలో దారుణం, మార్చి 6వ తేది రోజు బిటెక్ మొదటి సంవత్సర సెకెండ్ సెమిస్టార్ మ్యాక్స్ ఎమ్2 పరీక్ష రాయడానికి కళశాలలో పరీక్షా కేంద్రానికి వెళ్లిన రాకేష్‌ను కళశాల యాజమాన్యం అనుమతించలేదు. పరీక్షా 10 గంటలకు ఉంటే విద్యార్థి ముందుగానే పరీక్ష కేంద్రానికి హాజరయినప్పటికి పరీక్షకేంద్రంలో ఉన్న లెక్చరర్లు మాత్రం విద్యార్థిని అనుమతించలేదు. ఎందుకని ప్రశ్నించిన రాకేష్‌తో కళశాల ప్రిన్సిపాల్ క్రిష్ణమ చారి, సెక్రెటరి జీ.వి.క్రిష్ణ, కళశాల అడ్మినిస్ట్రేటర్ రాజశేఖర్ రెడ్డి, వారు నిన్ను అనుమతించకూడదని మాకు నిబంధనలు ఉన్నాయన్నారు, రాకేష్ అనే విద్యార్థిని అనుమతించాలంటే ముందు మా అనుమతి ఉండాలని గట్టిగా చెప్పడంతో మేము అనుమతించలేమని తేల్చిచెప్పారు. తరువాత ప్రిన్సిపాల్‌తో మాట్లాడిన చాల సేపటికి పరీక్ష ప్రారంభమైన అర్ధగంటకు అనుమతించారని విద్యార్థి రాకేష్ అన్నారు, పరీక్ష రాయడానికి వచ్చిన నన్ను అర్ధగంట బయట ఉంచి మానసికంగా నన్ను వేదనకు గురిచేస్తున్నారని, నేను పరీక్షలు రాసిన కావాలనే అటోనామస్ కావడంతో ఇష్టానుసారంగా ఫైల్‌చేస్తున్నారని గోదును వెళ్లబోసుకున్నాడు, జెబిఐఈటి కళశాల అటోనామస్ కావడం విద్యార్థులకు ఉరిగా మారిందన్నారు. కళశాలలో విద్యార్థుల ఫీజులపై, లక్షల రూపాయలు ఫీజులు వసులుచేసి, కల్తీఫుడ్‌ను పెడుతున్నారని యునివర్సీటిలో కంప్లైట్ చేశానని, విద్యార్థులకు సరైన భోజనాలు లేక ఫుడ్ ఫ్యాయిజన్ అయిందని, వాటి పై ప్రశ్నించినందుకే నన్ను వేధిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ఒక విద్యార్థిగా ఒక విద్యార్థి సంఘ నాయకుడిగా నేను ప్రశ్నించే స్వేచ్ఛా నాకు లేదా అన్నారు. గతంలో కూడ ఒక విద్యార్థి హస్టల్ లో విద్యార్థి ఉరివేసుకోని మరణించినా కనీసం మానవత కోనంలో చూడకుండా వారి అధికార బలాన్ని చూపించి ఆ కుటుంబాన్ని శోక సంద్రంలో ముంచారని ఆరోజు నేను విద్యార్థులతో కలిసి కళశాల యాజమాన్యం పై పోరాడినందుకే నన్ను ఇంత వేధనకు గురిచేస్తున్నారన్నారు. ఈ విషయం పట్ల ఉన్నత అధికారులు యూనివర్సీటి వైస్‌చాన్స్‌లర్లు చర్యలు తీసుకోవాలని వార్త పత్రిక ద్వార వెడుకుంటున్నానని తెలిపారు. వారు నన్ను ఎన్నిసార్లు పరీక్షలో ఫైల్‌చేసినా నేను మాత్రం విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతానని అన్నారు. విద్యార్థుల హక్కుల కోసం, విద్యార్థుల సమస్యల కోసం విద్యార్థులు కోట్టాడకపోతే ఎవరు కోట్లాడుతారని ప్రశ్నించారు. వెంటనే జేవిఐఈటి కళశాల పై ఎంక్వేరీ చేసి నాకు న్యాయం చేయాలని కోరారు.



విద్యార్థి రాకేష్‌ను పరీక్ష కేంద్రానికి వెళ్తే బయటే అనుమతి లేదంటు వైట్‌చేయించిన ఇనివిజిలేటర్

## కాచవాని సింగారంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీవో



కాచవాని సింగారంలో పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న ఎంపీవోతో పాటు సర్పంచ్ వెంకట్ రెడ్డి తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 9, ప్రభాతవార్త:
మండలంలోని కాచవాని సింగారం గ్రామంలో పలు అభివృద్ధి పనులను గురువారం మండల పరిషత్ అధికారి నందకిషోర్ పర్యవేక్షించారు. గ్రామ సర్పంచ్ కొంతం వెంకట్ రెడ్డితో కలిసి ఎంపీవో గ్రామంలోని హరితహారం నర్సరీని, పల్లె ప్రకృతి వనం, బృహత్ పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డును పరిశీలించినట్లు తెలిపారు. గ్రామంలో పలుచోట్ల హరితహారంలో నాటిన మొక్కలను పరిశీలించారు. వేసవిలో మొక్కలు ఎండిపోకుండా తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని సర్పంచ్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవోతో పాటు సర్పంచ్ వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ సిహెచ్. గీత తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డునిర్మాణం నాణ్యతతో త్వరగా పూర్తి చేయండి

ఘట్‌కేసర్, మార్చి 9, ప్రభాతవార్త:
రోడ్డు నిర్మాణ పనుల్లో జాప్యం చేయకుండా ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ సింగారం చౌరస్తాలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. నారపల్లి నుంచి ఎదులాబాద్ వరకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన సీఆర్ఆర్ నిధులు రూ.17 కోట్లతో రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎంపిపి సూచించారు. ఆర్అండ్‌బి డిఈ రవీందర్‌గౌడ్, ఎంపిటిసి సభ్యులు పులకంటి భాస్కర్‌రెడ్డి, నిరుడి రామారావు, పంచాయతీ కార్యదర్శి గౌతమి, మాజీ సర్పంచ్ బైరు రాములుగౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, మండల బిజెపి ప్రధానకార్యదర్శి కొటగిరి ప్రభంజన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

## "పది"లో మెరుగైన ఫలితాల సాధనే లక్ష్యం

**- జిల్లా విద్యాధికారి రేణుకాదేవి**



మీడియాతో మాట్లాడుతున్న డిఈఓ

తాండూరు, మార్చి 9, ప్రభాతవార్త :
"పది"లో మెరుగైన ఫలితాల సాధనే లక్ష్యంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా విద్యాధికారి రేణుకాదేవి తెలిపారు. గురువారం వికారాబాద్ జిల్లా తాండూరులోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్బంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలో సుమారు 13,324 మంది విద్యార్థులు పదవతరగతి పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. అందులో 8500 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, మిగతావారు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు. జిల్లాలో 70 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేక తరగుతులతో పాటు ప్రత్యేకంగా రూపొందిచిన అభ్యాస దీపికలు అందించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రత్యేక తరగతుల సమయంలో విద్యార్థులకు అల్పాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించడం జరిగిందని చెప్పారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఆమె వెంట మండల విద్యాధికారి వెంకటయ్యగౌడ్ ఉన్నారు.

## క్రికెట్ పోటీల్లో మర్పల్లి టీం ఘన విజయం



ట్రోఫీ అందజేస్తున్న ఎస్‌కేఆర్ ట్రస్ట్ ఛైర్మన్ సనగారి కోండల్ రెడ్డి

మర్పల్లి మార్చి 9 ప్రభాతవార్త :
మర్పల్లి మండలంలో సీఎం కేసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 17న ఎస్‌కేఆర్ ట్రస్ట్ అధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ టూ ఆల్ క్రికెట్ టోర్నమెంట్ లో 70టీంలు పోటిపడిగా మర్పల్లి టీం విన్నర్ గా, మరియు కల్‌ఖోడ టీం రన్నర్‌గా నిలిచాయి. గురువారం నాడు టోర్నమెంట్ నిర్వహకులు, ఎస్‌కెఆర్ ట్రస్ట్ ఛైర్మన్ జిల్లా గ్రాంథలాయ మాజి ఛైర్మన్ సనగారి కోండల్ రెడ్డి విన్నర్ టీం కు 1లక్షా రూపాయలు మరియు ట్రోఫీ, రన్నర్ టీం కు గాను 50 వేలు మరయు ట్రోఫి అందజేశారు. మ్యాన్ ఆఫ్‌ది సిరిస్‌కి 10వేల రూపాయలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గెలుపు ఓటమిలు సహాజం అని ,క్రీడలతో స్నేహబావం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ రమేశ్వర్, సొసై టి వైస్ ఛైర్మన్ పసియోద్దిన్, సర్పంచ్ ధరమ్ సింగ్, ఎంపీటిసీ రవీందర్, సీనియర్ నాయకులు బంటు రమేష్, రతన్, రవిందర్ రెడ్డి, రవిందర్, నవీన్, నర్సింహారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, నాయకులు పాల్గోన్నారు.

## ఎంపిడిఓకు సర్పంచ్‌ల వినతి



ఎంపిడివోకు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్‌లు

తలకొండపల్లి మార్చి9, ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు గురువారం సెంట్రల్ ఫైనాన్స్ నిధులను దారి మళ్లించడం విషయంలో ఎంపిడివోను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ....సుమారు సంవత్సర కాలం నుండి గ్రామ పంచాయతీలకు నిధులు రాక నిత్యం గ్రామాలలో సర్పంచ్‌లు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేసిన పనులకు బిల్లులు రాకపోగా, అప్పులతో ఇబ్బందులుపడుతున్నారు. ఈ నెల జీపి అకౌంట్స్‌లలో సెంట్రల్ ఫైనాన్స్‌లో నిధులు జమకావడంతో అధికారులు గత 4 సంవత్సరాల నుండి ఉన్న పెండింగ్ జిఎస్టీ, ఐటి, క్యూసీ సీనారేజ్ బిల్లుల పేరుతో గ్రామ పంచాయతీ నిధులను దారిమల్లించలనే ఉద్దేశాన్ని విరమించుకోవాలని అధికారులకు వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. అధికారులు స్పందించి ముందుగా సర్పంచ్‌లు అప్పులు చేసి పనులు చేసిన బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో డిపిఒ ఆఫీస్, కలెక్టర్ ఆఫీస్‌ల దగ్గర అందరూ సర్పంచ్‌లతో కలిసి ధర్నా చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బండి రఘుపతి, రమేష్ యాదవ్, శ్యాంసుందర్ రెడ్డి, బక్కి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధితోనే సమాజ పురోగతి: జడ్పీచైర్మన్

ఘట్‌కేసర్, మార్చి 9, ప్రభాతవార్త:
మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజలకు సేవలందిస్తున్న గ్రామ కార్యదర్శి గౌతమితో పాటు మహిళా ఉద్యోగులకు సన్మానం చేశారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, ఎఎన్ఎంలు, పారిశుద్య కార్మికులను శాలువాలతో సత్కరించి గౌరవించారు. మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి విచ్చేసి సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. అంకితభావంతో ప్రజలకు సేవలు అందిస్తున్న ఉద్యోగులకు సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈసందర్భంగా మహిళా ప్రజాప్రతినిధులు, కార్మికులు పాటలతో నృత్యాలు చేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు బైరు రాములుగౌడ్, నక్క వరలక్ష్మి, వార్డుసభ్యులు బైరు లక్ష్మణ్‌గౌడ్, మంచాల సుధాకర్, బండ్లగూడెం వాణి నాగేశ్‌గౌడ్, మంద స్వామిదాస్, రడమల్ల బోజిరెడ్డి, బిలకంటి స్వాతి దావిద్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



చౌదరిగూడలో మహిళా ప్రజాప్రతినిధులు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, సర్పంచ్ రమాదేవి రాములుగౌడ్